# మగవాళ్ళూ! మారాలి!!

## అవాళ ఆదివారం

సందీప్ పెళ్ళిచూపులకు బయలుదేరిన రోజు!

వి ఆర్ కాలేజీ సెంటర్లో టౌన్‌బస్‌కోసం, ఫ్రెండ్స్‌తో నిరీక్షిస్తున్నాడు.

"సందీ! పెళ్ళిచూపులకు వెళ్ళాలి, రమ్మన్నావ్— తీరా వస్తే, టౌన్ బస్ అంటున్నావ్? కారూ, బీరూ లేకుండా ఏం పెళ్ళిచూపులోయ్?'' అంటూ పెదవి విరిచాడు సందీప్ మిత్రులతో ఒకడు.

"కారులో ఏముంది? బీరులో ఏముంది?? కన్నెపిల్ల కళ్ళలో వుంటుందిరా కావాల్సిందంతా"— అని కవిత్వం చెప్పాడు సందీప్ మరో క్లోజెస్ట్ ఫ్రెండ్.

"టౌన్‌బస్ ప్రయాణంలో మజా వాడికేం తెలుసురా, ఎప్పుడూ తెలుగు సినిమాలు చూసే శుద్ధ బుద్ధావతారం?"

—అని ఫక్కున నవ్వేశాడు సందీప్.

మిత్రులు శృతి కలిపారు.

ఇంతలో—

టౌన్‌బస్ పగ్గాలు తెంచుకొని, భూలోకం మీదికి దూకిన యమ ధర్మరాజు వాహనంలా పరుగెత్తుకొస్తూంది. సైకిళ్ళూ, రిక్షాలు భీతా వహంగా అటూ యిటూ బెదిరి - పారిపోతున్నాయి.

బస్ వచ్చి, ఆగింది—

సీతాకోకచిలుకల్లా అలంకరించుకున్న కొందరమ్మాయిలు ఎక్కారు.

ఎవరో ముసలావిడ 'ఆ బస్సు ఎక్కడికెళుతుందని' అడుగుతూ వుంది.

అదంతా పట్టించుకోకుండా - అమ్మాయిల వెనకే ముందు సందీప్, వెంట మిత్ర బృందం ఎక్కారు బిలబిలా.

బస్ రంకేసి కదిలింది.

సందీప్ ముందు నిలుచొనివున్న అమ్మాయి - పసుపు పచ్చని శరీర ఛాయలో, 'నెమలి కన్ను' బులుగు జీలుగు చీరలో - ఎంత మృదువుగా, ఎంత మధురంగా వుందో !

సందీప్‌ను మత్తు ఆవరించినట్లయింది.

సుగంధ పరిమళం !

ఆమెలోంచే ననిపించింది సందీప్‌కు—

మెల్లగా ఆమెకు - అంటే ఆ 'నెమలి కన్ను'కు — బాలా దగ్గరగా, సన్నిహితంగా తన 'పొజిషన్'ను 'అడ్జస్ట్' చేసుకున్నాడు.

బస్ డ్రయివర్‌కు బి. పి. వుందేమో — ఎంతో స్పీడ్‌గా పోనిస్తాడు, అంతలోనే సడన్ బ్రేకులూ వేస్తాడు.

సందీప్ మనసులో డ్రయివర్ ఓ దేవుడు!

"వద్దు—బాబూ! దేవుళ్ళా వచ్చి నన్ను కాపాడారు. మీ మేలు ఈ జన్మలో మరిచిపోను." రెండు చేతులు ఎత్తి నమస్కరించింది టవల్ జారిపోయింది. గబుక్కున వంగి, అందుకుని మళ్ళీ నిండుగా కప్పుకుంది.

చీకట్లు పూర్తిగా ఆవరించాయి.

"చూడండి! చీకటిగా వుంది. అదీగాక ఆ దుర్మార్గుడు ఇక్కడెక్కడో నక్కి వుంటే, మీరు మళ్ళీ ప్రమాదంలో చిక్కుకుంటారు. నన్ను నమ్మండి. నా మాట వినండి. మీ యింటి దగ్గర దించుతాను. రండి."

ఓ క్షణం ఆలోచించి, ఆ తరువాత టాప్‌లేని ఆ జీప్ వెనుక సీటులో ఎక్కి, బిక్కు బిక్కుమంటూ కూర్చుంది. జీప్ మెల్లగా బయలుదేరింది.

* * * *

ఆమె భయం నుండి కాస్త విముక్తి అయిందని అనుకున్నాక అడిగాడు మురళీధర్. "మీరిక్కడికెలా వచ్చారు? అసలేమయింది? మీకు ఎవరూ లేరా?". సన్నగా ఏడుస్తూ, మధ్యలో వెక్కుతూ— "నాన్న చని పోయి నెలరోజులు కూడా కాలేదు. అమ్మ జబ్బుతో మంచంలో ఉంది. మూసిన కన్ను తెరవడం లేదు. పూట జరగడం లేదు. అందుకే ఈవేళ మొదటిసారిగా కూలికి వస్తే కామందుగారి కొడుకు ఇలా చేశాడు." చెప్పింది.

"మీతోబాటు కూలీలు మరెవ్వరూ రాలేదా?"

"వచ్చారు. వాళ్ళు లెక్క ప్రకారం.... నాలుగు బార్ల పొద్దుతోనే వెళ్ళిపోయారు."

"మరి, మీరూ వారితో బాటే ఎందుకు వెళ్ళలేదు?"

ఆత్మీయుడు దొరికినట్లు, గుండె విప్పి అతని ముందు పరిచింది ఆమె. "మా నాన్న ఆ కామందుగారింట్లో వెట్టి చాకిరి చేసేవాడు. పెళ్ళి కని నాన్న వారి దగ్గర రెండు వందలు అప్పు చేశాడట. వడ్డీ, మొదలు

బ్రేక్ పడ్డప్పుడల్లా 'నెమలికన్ను'ను తను గుద్దుకుంటున్నాడు సుతారంగా— ఒక్కోసారి సూటిగా—

ఆమె అప్పటికీ ఒకటి రెండుసార్లు తిరిగిచూసింది, హెచ్చరికగా—

సందీప్ లెక్కచెయ్యలేదు

ఆమెకు సర్దుకునేందుకు కూడా వీలు లేనంత రష్. "గాంధీ బొమ్మ" ట్రంక్‌రోడ్ సెంటర్ వచ్చినప్పుడు— బస్ ఆగింది 'నెమలికన్ను' వెను దిరిగి, కళ్ళనిండా కోపంగా సందీప్‌ను చూసింది.

సందీప్ ఏమీ తెలియని వాడిలా, సభ్యతగా నిలుచొని వున్నాడు, ఒక్కడుగు వెనక్కువేసి, నెమలికన్ను కొంచం రిలీఫ్ ఫీలయింది.

బస్సులోకి ముందూ, వెనకా కూడా ఎక్కారు జనం—భారతదేశం యిలాగే వుందిప్పుడన్నట్లు

ఎవరో పసిపాప బస్సులో వత్తిడికి కామోసు గుక్కపట్టి ఏడుస్తూ వుంది.

బస్ కదలగానే—సందీప్ మళ్ళీ పొజిషన్ అడ్జస్ట్ చేసుకున్నాడు.

"నెమలికన్ను" అవస్థ చెప్పనలవికాదు. కడుపులోని పేగులన్నీ చుట్టబెట్టుకొని, డోకు వచ్చేలా వుంది

మరో స్టాపింగ్ రాగానే, నెమలికన్ను అండ్ పార్టీ దిగారు.

సందీప్ అండ్ ఫ్రెండ్స కూడా అదే స్టాపింగ్‌లో దిగాలి.

"నెమలికన్ను" చురుగ్గా సందీప్‌ను చూసి, అసహ్యంగా ఏవేవో తిట్టుకుంటూ వెళ్ళిపోయింది.

ఆమె కాస్తంత స్పర్శకే విజేతలా మురిసిపోయి—ఆ ఘనకార్యాన్ని వివరించి, స్నేహితులకు కూల్‌డ్రింక్స్ ఇప్పించాడు సందీప్ అక్కడికక్కడే. మిత్రులంతా ఆనందించారు; సందీప్‌ను అభినందించారు.

✿ ✿ ✿

'సరిగమ్ సదన్'లో పెళ్ళిచూపుల వేడుక జరుగుతూవుంది.

సందీప్ తన స్నేహితులతో టిప్ టాపుగా సోఫాలో ఆశీనుడై వున్నాడు.

అమ్మాయి శైలజను ముస్తాబుచేసి, నేస్తాలు హాల్లోకి తీసుకొచ్చారు.

అబ్బాయికి డ్రింక్ యివ్వమన్నారు పెద్దలు.

బంగారు తీగలా మెరిసిపోతున్న శైలజ సిగ్గుగా డ్రింక్ తీసుకొని, అలవోకగా అబ్బాయిని చూసింది.

ఆమెకంటే ముందు సభ్యతగా కూర్చొనివున్న "సందీప్"ను—ఆమె నేస్తాలు చూశారు. వారిలో 'నెమలికన్ను' కూడా వుంది.

శైలజ డ్రింక్ తీసుకొని, ముందుకు రాబోయింది. నెమలికన్ను శైలజను ఆపి, కూల్‌డ్రింక్ తను తీసుకొని—సందీప్ దగ్గరికొచ్చి, "గెట్ అప్....అండ్ గెట్ అవుట్" అన్నది పరుషంగా

సందీప్ బిత్తరపోయి, లేచి నిలుచున్నాడు మిత్ర సమేతంగా.

అక్కడున్న అందరూ ఆశ్చర్యపోయారు, అర్థంకాక.

"చదువుకుంటే సరిపోదు; సభ్యత, సంస్కారం వుండాలి" అన్నది నెమలికన్ను రోషంగా. సందీప్ అండ్ మిత్రులు పెదవి మెదపలేక పోయరు. బిక్క ముఖాలతో వెళ్ళిపోయారు. జరిగింది ధైర్యంగా చెప్పింది 'నెమలికన్ను'! 'ఇడియట్స్' అనుకుంది శైలజ.

★